# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.25.11-2018.**

## నకిలీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా చెలామణీ అవుతున్న నలుగురు సభ్యుల ముఠా గుట్టురట్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

***నిందితుల వద్ద నుండి ప్రింటర్, నకిలీ ఫుడ్ సేఫ్టీకి సంబందించిన సివిల్ సప్లై కార్పోరేషన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సర్టిఫికేట్లను, నకిలీ ఫుడ్ సేఫ్టీ స్టాంపులు-2, నకిలీ ఐ.డి కార్డులు-2, హోండా కారు-1, సెల్‌ఫోన్‌లు-6 మరియు నగదు రూ.4,590 స్వాధీనం***

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు చట్ట వ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసిన కమీషనర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు వివిధ రకాల నేరగాళ్లను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా చెలామణీ అవుతూ ప్రజలను మోసం చేస్తున్న నలుగురు సభ్యుల ముఠాను మరియు నకిలీ ఐ.డి కార్డులను, సివిల్ సప్లై కర్పోరేషన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సర్టిఫికేట్లను మరియు నకిలీ స్టాంపులతో షాపులలో దాడులు చేసి షాపు యజమానులను బెదిరించి మోసం చేస్తు వారికి ఫైనులు వేసే నలుగురు నిందితులను **ది.25.11.18న టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి పింటర్, నకిలీ ఫుడ్ సేఫ్టికి సంబందించిన సివిల్ సప్లై కార్పోరేషన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సర్టిఫికేట్లను, నకిలీ ఫుడ్ సేఫ్టీ స్టాంపులు-2, నకిలీ ఐ.డి కార్డులు-2, హోండా కారు-1, సెల్‌ఫోన్‌లు-6 మరియు రూ.4,590 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.**

విచారణలో... విజయవాడ, భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.25.11.2018న విద్యాధరపురం ఏరియాలో కొంత మంది వ్యక్తులు ఫుడ్‌సేఫ్టీ అధికారులమని చెప్పి షాపు యజమానుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు విజయవాడ కమీషనర్ టాస్క్‌ఫోర్స్ ఏ.సి.పి శ్రీ జి.రాజీవ్ కుమార్ గారు మరియు వారి సిబ్బందితో దాడిచేసి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది.

<u>నిందితుల వివరాలు:</u>

**1) విజయవాడ, విద్యాధరపురాని చెందిన వజ్జల శ్రీనివాస్ కుమార్(48).**

**2) విజయవాడ, విద్యాధరపురాని చెందిన లోకం బాలాజీ(42)**

**3) విజయవాడ, విద్యాధరపురాని చెందిన అత్తమూరి కిరణ్ కుమార్(39)**

**4) గుంటూరు జిల్లా, తాడేపల్లికి చెందిన కలిగితి కిరణ్ కుమార్(32)**

పై నలుగురు నిందితులు విజయవాడ, విద్యాధరపురం ఏరియాలోని అహారపదార్ధల షాపుల వద్దకు వెళ్ళి షాపు యజమానులకు ఫుడ్ సేఫ్టీ అధికారులమని షాపులలో ఆహారపదార్ధల నాణ్యతను తనికీ చేయాలని వారికి చెప్పి ఆహారపదార్ధాలను తనికి చేసి వాటిలో నాణ్యత లోపించిందని షాపు యజమానులను బెదిరించి మీకు జరిమానా విధిస్తున్నామని చెప్పి వారితో తెచ్చుకున్న నకిలీ పత్రాలపై జరిమానాలను విధించి అక్రమంగా వారి వద్దనుండి నగదును వసూలు చేస్తున్నారు. వీరిలో ప్రదాన నిందితుడు అయిన వజ్జల శ్రీనివాస్ కుమార్ ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టరుగా, లోకం బాలాజీ, అత్తమూరి కిరణ్ కుమార్‌లు అటెండర్లగాను మరియు కలిగితి కిరణ్ కుమార్ కారు డ్రైవర్‌గా ఉండి విజయవాడ నగరంలో గత కొంత కాలంగా వీరు తిరుగుతూ షాపు యజమానుల దగ్గర నుండి నగదును వసూలు చేయడం జరిగింది. వజ్జల శ్రీనివాస్ కుమార్ గతంలో ఇదేతరహా నేరాన్ని ఉయ్యూరు పరిసర ప్రాంతంలో చేయగా ఉయ్యూరు పోలీసు వారు అరెస్టు చేయడం జరిగింది. పట్టుబడిన నలుగురు నిందితులను భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో తదుపరి దర్యాప్తు నిమిత్తం వీరిని అప్పగించడం జరిగింది.

విజయవాడ నగరంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక పనుల గురించి ఎవరికైనా సమాచారం ఉన్న యెడల పోలీస్ కంట్రోల్ రూమ్ నెం. 2579999, 2576956 గాని, డయల్ 100కు గాని, 4వ లయన్ యాప్ ద్వారా గాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నంబరు 7328909090, "చేరువ" నేర నియంత్రణ అవగాహన రథం లేదా మీ దగ్గరలో ఉన్న ఇంటర్‌సెప్టర్ వాహనంలో విధులు నిర్వహిస్తు సిబ్బందికి గానీ లేదా టాస్క్‌ఫోర్స్ కార్యాలయం ల్యాండ్‌లైన్.0866 2575235కు గాని సమాచారం అందిస్తే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని విజయవాడ పోలీస్ కమీషనర్ గారు తెలియజేయడమైనది.

-- xx --